కర్నూలు | నంద్యాల
వార్త
29 జనవరి 2026 గురువారం పేజీలు 4

వేగవంతంగా.. సుండిపెంట అభివృద్ధి పనులు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి28, ప్రభాతవార్త

నంద్యాల జిల్లా, శ్రీశైలం నియేజకవర్గం, శ్రీశైలం మండలం, సుండిపెంట గ్రామం అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. సుండిపెంట రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులకుగాను శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్య్ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయం. కాలనీ ప్రజల కళను సహకారం అవుతుండడంతో ప్రజలు హర్షిస్తున్నారు. ఓ వైపు రోడ్ల విస్తరణ పనులు, మరో వైపు ఇంటింటికి మంచీనీటి కుళాయి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. కాలనీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా అబివృద్ధి పనులు ముందుకు తీసుకుపోవడం సంతోషాన్ని ఇస్తున్నది అంటున్నారు ప్రజలు. పనుల వేగవంతంలో ఎప్పటికప్పుడు తేదేపా శ్రీశైలం మండలం ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి సమాచారం తెలుసుకుంటూ నాయకులకు తగు సూచనలు ఇస్తున్నారు. గుంతల పడిన రోడ్లతో నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నూతన రోడ్ల పనులతో ఆనందనిస్తుంది. విస్తరణ పనులకు ఏమ్మెల్యే అశించిన రీతిలో ప్రజల సహకారం అందించడం జరుగుతుంది. ప్రజల సహకారంతో ఏమ్మెల్య్ సుండిపెంట గ్రామాన్ని మరింత అబివృద్ధి పథంలో నడిపిస్తారన్న ఆశలు పెరుగుతున్నాయి.

ఆదోని జిల్లా సాధనకు..

అడ్డుపడుతున్నది..ఎవరు..!?

- పత్తాలేని అధికార పార్టీ..!
- పోరు పటిమ చూపుతున్న జేఏసీ.

ఆదోని జిల్లా సాధన కొరకు ఐదు నియోజకవర్గాల బందును జయప్రదం చేయడంలో జిల్లా సాధన కమిటీ తన పోరాటపటిమతో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను అద్దం పట్టేలా ఐదు నియోజకవర్గాలలో బందును జయప్రదం చేసింది ఆదోని జిల్లా కేంద్రంగా చేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఆదోని ఎమ్మిగనూర్ పత్తికొండ ఆలూరు మంత్రాలయం నియోజకవర్గ కేంద్రాలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో కొన్ని గ్రామాల్లో కూడా విద్యా సంస్థలను వాణిజ్య సంస్థలను మూసివేసి జిల్లా సాధనకు చేస్తున్న ఉద్యమాన్ని బలపరిచాయి గత 75 రోజులుగా రిలే నిరాహార దీక్షలతో దాదాపు అన్ని కేంద్రాల్లో శిబిరాలు కొనసాగిస్తున్న ప్రభుత్వం నుండి ముఖ్యంగా అధికార పార్టీ నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ...

ఆదోని విద్య, జనవరి 28 ప్రభాతవార్త :

డిసెంబర్ 10 నా జరిగిన బందులో ఉత్సాహంగా పాల్గొన్న కూటమి జనవరి 24న జరిగిన బందులో మాత్రం ఎక్కడ కనిపించక పోవడంతో ప్రజలు అవాక్కయ్యారు కూటమిలో భాగస్వామిగా ఉన్న బిజెపి మాత్రం తమ కార్యకర్తలను ఈ కార్యక్రమానికి హాజూరయ్యేటట్లు జాగ్రత్త పడిందిగత కొంతకాలంగా ఆదోనికేంద్రంగా కూటమి రాజకీయాలు కలకలం రేపుతున్నాయి ఈ ఐదు నియోజకవర్గాలలో రెండు నియోజకవర్గాలలో వైసిపి ఆదోనిలో బిజెపి ఎమ్మిగనూరు పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే లాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడం జరిగింది ఆదోనిలో బిజెపి అభ్యర్థిగా పార్టీ సారథి విజయం సాధించడంతో కొంతకాలంగా బిజెపి వర్సెస్ టిడిపిగా రాజకీయాలు నడుస్తున్నాయి ఒకరిపై ఒకరు భూకబ్జాల ఆరోపణలతో పత్రికలకు ఎక్కడం ఇక్కడ సర్వసాధారణమైంది గతంలో మండల విభజన పేరుతో నడిచిన రాజకీయ ఎత్తుగడలకు ఆదోని కేంద్ర బిందువు అయింది ఈ చదరంగంలో టిడిపి పై చేయి సాధించిందని చెప్పవచ్చు దీంతో మరింతగా బిజెపి టిడిపిల మధ్య కోల్డ్ వారు బలపడింది ఈ నేపథ్యంలో ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని సంకల్పంతో..

● వివరాలు 2లో

పదిలో వందశాతం ఉత్తీర్ణత..

పెంచే విధంగా కృషి చేయాలి

గోనెగండ్ల, జనవరి, 28, ప్రభాతవార్త :

జిల్లాలో ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ,సరి కోరారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులలో విద్యాప్రమాణాలను పరిశీలి ంచారు. పదవ తరగతిలో లెక్కలు, ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లలో విద్యార్థులు పూర్‌గా ఉన్నారని వారికి పరీక్షలు ప్రారంభం అయ్యేలోపు మంచి బోధన అందించాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సబ్జెక్ట్‌పై విద్యార్థులకు పట్టు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పరీక్షలు దగ్గర పడుతున్నాయి కావున విద్యార్థులు సమయంను వృధా చేయకుండా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. 100 రోజుల ప్రణాళిక కింద జిల్లాలో ప్రతి పాఠశాలను ఒక ఆఫీసర్ దత్తత తీసుకున్నారని వారు ఆ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలన్నారు. కర్నూలు జిల్లాలో ఎక్కువ శాతం కూలీలు వలసలు వెలుతున్నారని వారి వెంటనే తమ పిల్లలను కూడా తీసుకువెలుతున్నారని దీంతో విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయన్నారు. అలాగే జిల్లాలో ఇప్పటి వరకు 10,500 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు వలస వెళ్లారని అయితే అందులో 9వేల మంది విద్యార్థులను వెనక్కి రప్పించామని ఇక 1500 మంది విద్యార్థులను మాత్రమే వెనక్కు రంపిచాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ సుధాకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

–భోజన పథకంను పరిశీలించిన కలెక్టర్ః

గోనెగండ్ల ఉన్నత పాఠశాలలో బుధవారం మద్యహ్నభోజన పథకంను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పరిశీలించారు. మెను ప్రకారం భోజనం వండుతున్నారా లేదా అని పిల్లలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. అందుకు గాను విద్యార్థులు అన్నం, కోడుగుడ్డు, సరిగా ఉడకడం లేదని తెలిపారు. దీంతో కలెక్టర్ భోజనంను వండే వంట ఏజేన్సీనీ తొలగించాలని సంబంధింత అధికారులకు ఆదేశించారు. పాఠశాల భోజనం సరిగా లేదని మాకు ఫిర్యాదు అందాయని అందుకు గాను పరిశీలించడం కోసం వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే కేఈ

పత్తికొండ, జనవరి 28, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జూటూరు గ్రామంలో మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు డబల్ ఇంజన్ ప్రభుత్వంలో సంక్షేమము అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకుపోతున్నామని, ప్రధాన మంత్రి మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా ఏపి అభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో మద్దతు ధరలు. పంటలభీమా ఉచిత ఇసుక, పెన్సన్ల పెంపు, ఆరోగ్యశ్రీ, ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు, సేవలు, విద్యకు అత్యంత ప్రాధాన్యత, మహిళలకు ద్వాక్రా సంఘాల బలోపేతం. స్మార్ట్ గ్రామాల దిశగా ముందడుగు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప, నలగదొడ్డి మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్, ప్రమోద్ మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంది పంట కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలి : జేసి

తుగ్గలి, జనవరి 28, ప్రభాతవార్త:

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కంది పంట కొనుగోలును పారదర్శకంగా చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ క్వామార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని రైతు సేవా కేంద్రం నందు కంది పంట కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ నూరుల్ క్వామార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ కందుల కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ, తూకం విధానం పలు విషయాలను ఏవో సురేష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరగాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కంది పంటను కొనుగోలు చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. కొనుగులు ప్రక్రియ వేగవంతంగా జరగాలని కొన్న కంది పంటను గోదాములకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులను.. సొంత బిడ్డల్లా చూసుకోవాలి

- మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి : జిల్లా కలెక్టర్

నంద్యాల, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధిః

వసతి గృహాల్లో నివసిస్తున్న విద్యార్థులను వార్డెన్లు, సిబ్బంది తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సూచించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా వసతి గృహంలోని వసతులు, పరిశుభ్రత, నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తుందని ఆ నిధులు సద్వినియోగం కావాలంటే మెను ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలని అదేశించారు. వసతి గృహాలను శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా యూనిఫాం ధరించి పాఠశాలకు హాజరుకావాలని తెలిపారు. ఈవిద్యాసంవత్సరంలో వసతి గృహ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రమించి, తమ ప్రాంతానికి మంచిపేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

ఏకీ కృత కుటుంబ సర్వే తీరును పరిశీలన..

ఆదోని, జనవరి 28 ప్రభాతవార్త

ఆదోని పట్టణం ఇంజనీర్స్ కాలనీలో సుభద్రమ్మ ఇంటికి వెళ్లి వారి ఏకీ కృత కుటుంబ సర్వే నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏకీ కృత కుటుంబ సర్వే ను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ ,తహసీల్దార్ శేషఫణి , మున్సిపల్ కమిషనర్ కృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెట్టుబడులకు అనుకూలంగా..

కూటమి ప్రభుత్వం నిరంతర కృషి

- రోడ్లు భవనాలు, మౌలిక పెట్టుబడులశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

నంద్యాల, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధిః

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలంగా మౌలిక సదుపాయాల్లో ముందజలో నిలిపే దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింగ్స్ ఇండియా–2026 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈప్రతిష్టాత్మక ఎగ్జిబిషన్ ద్వారా పౌర విమానయాన రంగంలో జరుగుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై సమగ్ర అవగాహన లభించిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తెలిపారు.

కంభలదిన్నెలో.. విషాదం..!

: భార్యాభర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం..!
: భర్త మృతి.. భార్యను కర్నూలు తరలింపు

పెద్దకడబూరు జనవరి 28 ప్రభాతవార్త :

మండల పరిధిలో కుంభలదిన్నె గ్రామంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన కురువ బీరప్ప కురువ బీరమ్మ అనే దంపతులు ఆర్థిక సమస్యలు, చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్తపం చెంది అప్పుల బాధలు తట్టుకోలేక ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి భార్యాభర్తలు ఆత్మహత్యానికి పాల్పడగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు అంబులెన్స్ ద్వారా ఆదోని ప్రభుత్వాసుపత్రి తరలించగా భర్త కురువ బీరప్ప మృతి చెందగా భార్య బీరమ్మను మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు ఎక్కువై ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతూ భార్యాభర్తలు దారుణానికి పాల్పడ్డారని ఈ సంఘటనను బంధువులు ఫోన్ ద్వారా బీరప్ప కుమారుడు వెంకటేష్ కు సమాచారం అందించారన్నారు మృతుని కొడుకు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

అంగరంగ వైభవంగా.. శ్రీ సిద్ధేశ్వరస్వామి రథోత్సవం

- అశేష జనవాహిని మధ్య ముందుకు కదిలిన రథ చక్రాలు

హొళగుంద, జనవరి 28, ప్రభాతవార్త :

మండలకేంద్రమైన హొళగుందలోని స్థానిక కొండ గుహలలో వెలిసిన, కోరిన కోర్కెలు తీర్చే శ్రీ సిద్ధేశ్వరస్వామి మహా రథోత్సవం బుధవారం భక్తుల కోలాహలాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం ఆలయ పురోహితులు నిర్ణయించిన సమయంలో స్వామివారి మూల విగ్రహాలకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, రథంలో మూల విగ్రహాలను ఉంచి తేరు వీధిలో అశేష భక్త జనుల జయ జయ ధ్వనుల మద్య రదథన్ని జయజయ సిద్ధేశ్వర అంటూ ఎదురు బసవన్నగుడి వరకు రథాన్ని ముందుకు లాగారు. రతోత్సవ నిర్వహణ కోసం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్నగౌడ్, సోదరులు హెచ్.శివశంకర్‌గౌడ్, హెచ్.అమరగౌడ, తనయులు రాజా సిద్ధార్థగౌడ్, హర్షిష్‌గౌడ్ తదితరులు ముందుండి రథోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హొళగుంద, ఆస్పరి, చిప్పగిరి ఎస్ఐలు దిలీప్‌కుమార్, గురజాల సతీష్‌కుమార్ తదితరులు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక..

● వివరాలు 2లో

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు - 2026

కర్నూలు, హాస్పిటల్ జనవరి 28 ప్రభాతవార్త

ఉప రవాణా కమిషనర్, కర్నూలు వారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, డాక్టర్స్ కాలనీ, కర్నూలులో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాంతీయ రవాణా అధికారి ఎల్. భరత్ చవాన్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ఎంత ముఖ్యమో వివరించారు. కేంద్ర ప్రభుత్వ "గుడ్ సమారిటన్ – రాహ్ వీర్" పథకం ద్వారా ప్రమా దంలో గాయపడిన వారిని తొలి గంటలో ఆసు పత్రికి తరలిస్తేరూ.25,000 నగదు ప్రోత్సాహకం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. పాల్గొన్న వార ఎల్. భరత్ చవాన్ డా. ఎమ్. ఇందిరా శాంతి, జె. హేమంత్ , డా. ఆర్. కమ్లి నాయక్, డా.ఎస్. సోమశేఖర్ డా. ఆర్. రోషన్; కే. మల్లి కార్జున, ఆర్.మధుసూదన్, కె. రవీంద్ర కుమార్, ఎస్. నాగరాజ నాయక్, ఎం.వి. సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చౌడమ్మ జాతర ఉత్సవాలను చూసోద్దాం.. రండి

– 30 నుంచి ప్రారంభం కానున్న అమ్మవారి ఉత్సవాలు

కోడుమూరు, జనవరి 28, ప్రభాతవార్త ః

కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి తిరుణాల ఉత్సవాలకు ఆలయ ధర్మకర్తలు సర్వం సిద్ధం చేశారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాడి కూడా అమ్మవారి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ నెల 30వ తేది నుంచి అమ్మవారి తిరుణాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలల్లో ముందుగా గుమ్మటోత్సవంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. అదే విధంగా 31న రాత్రి ప్రభోత్సవం, ఫిబ్రవరి 1తేదిన నంది ధ్వజశావ, 2వ తేదిన అమ్మవారి రథోత్సవ వేడుకలు జరుగనున్నాయి. అలాగే 3వతేదిన తిరుగురథోత్సవం, 4న పారువేట, 5 వసంతోత్సవంతో చౌడమ్మదేవి జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ వేడుకలను తిలకించేందుకు ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు.

అలరించనున్న మన.. ఊరు.. మన జాతర ఉత్సవాల వివరాలు ః ప్రతి ఏటా మన ..ఊరు ... మన జాతర కమిటి ఆధ్వర్యంలో సాగిస్తున్న ఈ ఏడాది కూడా క్రీడా సంబరాలకు సర్వం సిద్ధం చేశారు. ఈ క్రీడలు ఇప్పటికే 23వ తేది నుంచే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.50వేలను పాలవారి భాస్కరరెడ్డి అందజేయనుండగా ద్వితీయ బహుమతిని 2003-04 ఎస్.ఎస్. సి బ్యాచ్ వారు అందజేయనున్నారు.

ఎమ్మెల్యే గౌరు చరితమ్మ చొరవతో కేసీకి నీరు

– ఈనెల 13 వరకు నీరు విడుదల – కేసీ నీటి సంఘం 13 చైర్మన్ రామచంద్రారెడ్డి, డబ్ల్యూ – 15 చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి – మండల అభివృద్ధి ఎమ్మెల్యేతోనే సాధ్యం – పంట దిలీప్‌కుమార్

గడివేముల, జనవరి 28, ప్రభాతవార్త; ఫిబ్రవరి 13వ తేదీ వరకు కేసీ కెనాల్‌కు నీరు విడుదల చేయడం జరుగుతుందని డబ్ల్యూ 13, 15 చైర్మన్‌లు పంట రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పంట రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంట రామచంద్రారెడ్డి మాట్లాడారు. గత నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యే గౌరు చరితమ్మను కలిసి రైతు సమస్యలను తెలియజేయడం జరిగిందన్నారు. తెలిపిన వెంటనే మా ముందే ఆమె ఇన్‌చార్జి మంత్రితో, నీటి పారుదల శాఖ మంత్రితో మాట్లాడి మా రైతులకు కచ్చితంగా ఒక 20 రోజులు నీరు కావాలని కోరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య సహకారంతో గడివేముల మండల రైతులకు నీటి విడుదలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ నీరు ఫిబ్రవరి 13వ తేదీ వరకు వస్తాయని, నీటిని పొదుపుగా వాడుకుంటూ కింది రైతులకు సహకరించాలని ఆయన తెలిపారు. దీంతో మండల ప్రజలు ఎమ్మెల్యే గౌరు చరితమ్మకు కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలు కాకముందే ప్రభుత్వంతో మాట్లాడి ఔటర్ రింగ్ రోడ్డును మంజూరు చేసిన ఎమ్మెల్యే గౌరు చరితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలగనూరు రిజర్వాయర్‌ను కూడా త్వరలో పనులు ప్రారంభించి రైతుల సమస్యను తీర్చి, రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరితమ్మ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వ సహకారంతో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అందుకు నిదర్శనం గత ఐఏబీ మీటింగ్‌లో నీరు రావు అని చెప్పిన కూడా పట్టుబట్టి కేసీ కెనాల్‌కు నీరు తెప్పించారని, గడివేముల మండల సమస్యను గుర్తించి ఔట్ రింగ్ రోడ్డు మంజూరు చేయించారన్నారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు మంజూరు చేయించారన్నారు. అతివేగంగా ప్రజా సమస్యలు పరిష్కరించే ఘనత ఎమ్మెల్యే గౌరు చరితమ్మకే దక్కుతుందన్నారు.

కర్నూలు మార్కెట్ యార్డ్‌లో కాటాల తనిఖీ

కర్నూలు అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త : కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి పర్యవేక్షక సిబ్బందితో కలిసి కాటాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ కాటాల నిర్వహణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. యార్డులో నిత్యం కాటాల తనిఖీలు చేపట్టాలని పర్యవేక్షణ సిబ్బందిని ఆదేశించారు. అలాగే కాటాలు పూర్తయిన అనంతరం మిగిలి ఉన్న కేజీలను కూడా తప్పకుండా పట్టి, బిల్లులో నమోదు చేయాలని కమిషన్ ఏజెంట్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా లావాదేవీలు నిర్వహించాలని కార్యదర్శి సూచించారు.

వైఎస్సార్సీపీ బలోపేతంకు ప్రతి ఒక్కరూ కృషి చేయండి

కర్నూలు సీటీ, జనవరి 28, ప్రభాతవార్త : వైఎస్సార్సీపీ బలోపేతం కు గ్రామ స్థాయి లో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెట్నేహళ్లి గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు గ్రామ కమిటీ, అనుబంధ కమిటీ ల నియామకం చేపట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కైవసం చేసుకోవాలని సూచించారు. 2029లో వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మన నియోజకవర్గం తరుపున ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే మంత్రి అయ్యే అవకాశం ఉందని అందరూ సమిష్టి కృషి తో పని చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు పాల్గొన్నారు.

విద్యా రంగాన్ని పరిరక్షించుకుందాం..!

ఆస్పరి, జనవరి 28, ప్రభాతవార్త: విద్యారంగాన్ని పరిరక్షించుకుందామని యు.టి.ఎఫ్. మండల అధ్యక్ష కార్యదర్శిలు లక్ష్మన్న, బాబు పిలుపు నిచాఱ్చరు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్తానిక కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు యు.టి.ఎఫ్. ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పదవ తరగతి విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ తోపాటు మోడల్ టెస్ట్ పేపర్స్‌ను ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో ముద్రించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రంగన్న, పవన్, సహా అధ్యక్షులు సత్యనారాయణ. గౌరవ అధ్యక్షులు నాగూరుబాష, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన బస్సు ప్రమాదం

ఆలూరు,జనవరి 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని కురువెల్లి గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు టైర్ పేలిపోయి తృటిలో ప్రమాదం తప్పింది. బుధవారం ఆదోని నుండి గూళ్యం వెళుతన్న ఆర్టీసి బస్సుకు చెందిన టైర్ పేలింది. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంగా బస్సును రోడ్డు సైడ్‌కు ఆపడంతో ఎలాంటి ప్రమాదం లేకుండా ప్రయాణికులు అందరు సురక్షితంగా బయటపడ్డారు. దాదాపు బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు కండెక్టర్ తెలిపారు. ప్రమాదం నుండి బయటపడి ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు డ్రైవర్‌కు అభినందనలు తెలిపారు.

పొజిషన్ సర్టిఫికెట్లను వెంటనే మంజూరు చేయాలి

నందికొట్కూరు,జనవరి 28,ప్రభాతవార్త: ప్రధాన మంత్రి, ఎన్టీఆర్ గృహాలు మంజూరు అయిన వారికి వెంటనే పొజిషన్ సర్టిఫికెట్లను తక్షణమే మంజూరు చేయాలని సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పట్టణంలో గత రెండు నెలల క్రితం నుండి దదాపు 400 మంది సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు మంజూరు అయ్యాయని అయితే బిల్లులు మంజూరు కావాలంటే తప్పని సరిగా పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని హౌసింగ్ అధికారులు తెలుపుతున్నారని దీంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, కావున లబ్దిదారులతో కలిసి 29వ తేదీ ఉదయం 10 గంటలకు రెవిన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు స్వామనన, ఆనంద్, బీబీ, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

డిప్యూటి తహాసిల్దార్‌గా ఎంపిక అయిన పరమేశ్వరీ

ఆస్పరి, జనవరి 28, ప్రభాతవార్త:మండల పరిధిలోని వలగొండ గ్రామానికి చెందిన పరమేశ్వరీ గ్రూప్ 2లో ప్రతిభ చాటి డిప్యూటి తహసిల్దార్‌గా ఎంపికయ్యారు. వలగొండ గ్రామానికి చెందిన తలారి పరుశురాముడు, పార్వతి దంపతుల కుమార్తెను బాగా చదివించారు. పరమేశ్వరీ వలగొండలో ఎంపిపి పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు, 6 నుంచి 10వ తరగతి వరకు ఆస్పరి కేజీబీవీ పాఠశాలలో, ఇంటర్మీడియట్ కర్నూలు చైతన్యఒ, డిగ్రీ పీజి తిరుపతి ఎస్.వి.యూనివర్శీటీ లో విద్యను అభ్య సించారు. పట్టుదలతో చదివి గ్రూపు 2లో మంచి ర్యాంక్ సాధించి డిప్యూటి తహాసిల్దార్ గా ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినంధించారు.

వెల్దుర్తిలో నేపియర్ గడ్డిపంట అగ్నికి ఆహుతి

వెల్దుర్తి, జనవరి 28, ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణ సమీపంలోని సుబ్బయ్యతాత ఆలయ రహదారిలో కౌలురైతు మహేష్ సాగు చేసిన నేపియర్ గడ్డిపంట బుధవారం అగ్నికి ఆహుతి అయ్యింది.పట్టణానికి చెందిర ఆర్యవైశ్య ప్రముఖులు తిరివీధి వంశీధర్‌కు చెందిన 6 ఎకరాల పొలాన్ని కౌలురైతు కౌలుకు తీసుకొని సాగుచేస్తున్నాడు.2 ఎకరాల మేర ఈ గడ్డిపంట మంటల్లో కాలిపోయింది.దీంతో దాదాపు రూ.5లక్షల రుపాయల ఆస్తినష్టం సంభవించినట్లు బాధిత రైతు తెలిపారు.సమాచారం అందుకున్న డోన్ ఫైర్‌స్టేషన్ అధికారి రంగస్వామిగౌడ్ ఆధ్వర్యంలో ఫైర్‌ఇంజన్‌తో ప్రమాద స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

యాగంటి లో బాల్యవివాహాల పై అవగాహన

బనగానపల్లె, జనవరి 28, ప్రభాతవార్త : బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం లో ఈవో పాండురంగా రెడ్డి , చైర్మన్ మోళీశ్వర రెడ్డి అధ్యక్షతన బాల్యవివాహాలపై వాటి చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలకు 18 సంవత్సరాలు నిండకుండా బాలురకి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం జరిపినట్లైతే అది బాల్య వివాహం అవుతుందని ఆలయంలో పనిచేసే ప్రతి ఒక్క సిబ్బందికి వీటిపై అవగాహన ఉండాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సోషల్ వర్కర్ ఓబులమ్మ, అవుట్ టచ్ వర్కర్ కుమారి, మహిళా సంరక్షణ కార్యదర్శి రూప, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు..

బాధితా కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నాయకులు

కౌతాళం రూరల్, జనవరి 28, ప్రభాతవార్త; మండలంలోని కుంటనహాల్ గ్రామ టీడీపీ నాయకులు కరిబసన్నగౌడ్ తల్లి ఈనెల 26వ తేదీన మృతిచెందారు. విషయం తెలుసుకున్న కౌతాళం మండల టీడీపీ నాయకులు కరిబసన్న గౌడ్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో ఎల్ఎల్‌సీ చైర్మన్ టిప్పుసుల్తాన్, రాష్ట్ర తెలుగు రైతు సంఘం కార్యదర్శి అడివప్పగౌడ్, కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతిరాజు, కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానంద్,యువ నాయకులు గొట్టయ్య,రేవన్న, ఏసుదాసు,గురు పాల్గొన్నారు.

పొగాకు రైతుల వద్ద కొనుగోలుకు ఆదేశం

వెల్దుర్తి, జనవరి 28, ప్రభాతవార్త : జిల్లాలో అ గ్రిమెంట్ ద్వారా పొగాకు సాగుచేసిన రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా పొగాకును కొనుగోలు చేయాలని ఐటిసి కంపెనీని ఆదేశించడం జరిగిందని కర్నూలు జిల్లా వ్యవసాయాధికారి పి.యల్.వరలక్ష్మీ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపం లోని జాతీయరహదారి ప్రక్కన యన్.సి.సి.యఫ్, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆమె మండల వ్యవసాయాధికారి(ఏఓ) అక్బర్‌బాషతో కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని మేనేజర్ షేక్షావలికి సూచించారు.ఖరీఫ్ 2025లో కందిపంట సాగుచేసిన రైతన్నలు ఎకరానికి 5.40 క్వింటాళ్ల చొప్పున మద్దతు ధరపై కందులు అమ్ముటకు మీ గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. రామళ్లకోట గ్రామంలో రైతుసేవాకేంద్రంలో ఏర్పాటుచేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేసి పంట నమోదు వివరాలను ఏఓ అక్బర్‌బాష, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులు పిఎం కిసాన్ కొరకు మీ గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాన్ని సంప్రదించి ఏపిఎఫ్ఆర్ ద్వారా రైతులు ఐడి పొందాలని కోరారు. వేరుశనగ, పొగా కు పంటలను ఆమె పరిశీలిం చారు. జిల్లావ్యవసాయాధికారి పి.యల్.వరలక్ష్మీ,ఏఓ అక్బర్‌బాష,డిసిఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ షేక్షావలి, ఏఇఓ అజయ్‌భార్గవ్, రైతుసేవా కేంద్రం సిబ్బంది తనుజ,రైతులు పాల్గొన్నారు.

నిత్యన్నదానానికి వెల్దుర్తి ఏఎస్సై బాలక్రిష్ణ విరాళం

వెల్దుర్తి, జనవరి 28, ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణ సమీపంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరసద్గురు సాయినాథ అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిసు ్తన్న నిత్యన్నదానానికి వెల్దుర్తి ఏఎస్సై బాలక్రిష్ణ బుధవారం కందిబ్యాళ్ల సంచి ఇచ్చి తన దాతృత్వం చాటుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు యార్లపాటి శ్రీధరశర్మ ప్రత్యేకపూజలు చేసి ఏఎస్సైకి తీర్థప్రసాదాలు అందించారు.ఆలయ కమిటీ సభ్యులు చిరంజీవి, గోపినాథ్ నాయుడు, మధు, ఫోటో స్టూడియో శేషు పాల్గొన్నారు.

శ్రీ సిద్ధేశ్వరస్వామివారిని దర్శించుకున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు

కౌతాళం, జనవరి 28, ప్రభాతవార్త; మండలంలోని హాల్వి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పురాతన దేలోయంలో శ్రీ సిద్ధేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా బుధవారం టీడీపీ సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సుఖ శాంతులతో సాగాలని స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండాని మొక్కు కోవడం జరిగిందన్నారు.సీనియర్‌నాయకులు చిన్న సిద్ధయ్య, అడివప్పగౌడ్, టీబీపీ చైర్మన్ టిప్పు సుల్తాన్, సింగిల్‌విండో చైర్మన్లు అల్లూరి వెంకటపతిరాజు, బోయ మారెప్ప, కాత్రికి చంద్ర, యువ నాయకులు సతీష్‌నాయుడు, సర్పంచ్ లక్కే గోవిందు, కాకం మల్లయ్య, గోపాల్, పక్కిరయ్య, హనుమంతు, మహాదేవ, శివ చూడి, మారెప్ప, గ్రామ నాయకులు సిద్ధన్నగౌడ్, కురువ నాగేష్,ఈడిగ హనుమంతు, కంబరా హనుమంతు, పక్కిరయ్య, దేవరెడ్డి, జయరాం, సోము, రంగస్వామి,మహేంద్రగౌడ్,ఖాజా,రామాంజినేయులు,స్వామి,కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

ఆదోనిలీగల్, జనవరి 28, ప్రభాతవార్త; మండలంలోని గణేకల్ గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారం రావడంతో బుధవారం ఆదోని శక్తి టీం సభ్యులు కె.రాజేశ్వరి, ఎం.నాగరాజు, మహిళా పోలీసు లక్ష్మిప్రియ, అంగన్‌వాడీ టీచర్ అంజనమ్మ గ్రామానికి చేరుకున్నారు. బాల్యవివాహం చేయడం వల్ల జరిగే నష్టాలను కుటుంబ సభ్యులకు తెలియజేశారు. బాల్యవివాహం చేయడం చట్టరీత్యా నేరమని, 18 ఏళ్లు నిండిన తర్వాతనే బాలికలకు వివాహాలు చేయాలని సూచించారు. కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలు చేసినా, ప్రోత్సహించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అన్నప్రసాద వితరణకు లక్షరూపాయల విరాళం

మహానంది, జనవరి 28, ప్రభాతవార్తః మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల కోసం అమలవుతున్న నిత్య అన్నప్రసాద వితరణకు లక్షరూపాయల విరాళాన్ని భక్తుడు అందజేసినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం గడివేముల మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన సత్యనారాయణ శెట్టి శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్ల దర్శనాంతరం దేవస్థాన కార్యాలయంలో స్వామివారి అన్నప్రసాద వితరణకు అందజేసినట్లు తెలిపారు. అలాగే గో సంరక్షణ కోసం రూ.50 వేలు అందజేసినట్లు తెలిపారు. వారికి దేవస్థాన ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించినట్లు తెలిపారు.

రెవిన్యూ క్లినిక్‌లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించిన ఆర్డీఓ నాగజ్యోతి

– ప్రభుత్వ భూములు ఇతరులపై అన్‌లైన్ చేస్తే కఠిన చర్యలు

పాములపాడు, జనవరి 28, ప్రభాతవార్తః పాములపాడు మండలంలోని రెవిన్యూ క్లినిక్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారాలపై ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి బుధవారం పరిశీలించారు. ఫిర్యాదులను సక్రమంగా పరిష్కరిస్తున్నారా లేదా అని అరాతీశారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ డిసెంబరు 20 నుండి పీజీఆర్ఎస్‌లను రెవిన్యూ క్లినిక్‌లుగా మార్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలాల వారిగా రెవిన్యూ క్లినిక్ ఫిర్యాదుల పరిష్కారంపై పరిశీలించడం జరుగుతుందని అందులో భాగంగా బుధవారం పాములపాడు మండలంలో వచ్చిన ఫిర్యాదులను ప్రాపర్‌గా పరిస్కరిస్తున్నారా లేదా అని పరిశీలించడం జరిగిందన్నారు. మండలంలో 21 ఫిర్యాదులు రాగ వాటిలో 11 పరిష్కారం అయినట్లు తెలిపారు. 10 ఫిర్యాదులు వివిధ దశలో విచారణజరుగుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా వేంపెంట గ్రామంలో మూడోదశ రీసర్వే విఆర్వో లాగిన్‌లో నిర్వహిస్తున్నారని ఎలాంటి తప్పిందాలు లేకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభద్రమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఇతరులపై అన్‌లైన్‌చేస్తే ఏవరైనా ఫిర్యాదుచేయవచ్చుః 1977 చట్టం (పీఓటి) ప్రకారం ప్రభుత్వ భూములు అమ్ముకూడదు, కొనకూడదు వారసత్వ ప్రకారం అన్‌లైన్ చేయడం జరుగుతుందని అలా కాకుండా ఏవరైనా అమ్మినా, కోనినా తెలిసి ఫిర్యాదుచేస్తే అన్‌లైన్‌చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుంటామని ఆర్డీవో నాగజ్యోతి తెలిపారు.

ఆదోని జిల్లా సాధనకు.. అడ్డుపడుతున్నది..ఎవరు..!?

(మొదటి పేజీ తరువాయి) : మొదట్లో అన్ని పార్టీలు మద్దతు పలికి ఉద్యమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లారు రాను రాను టిడిపిలో ఒక బలమైన వర్గం చక్రం తిప్పడంతో టిడిపి వర్గాలలో జిల్లా సాధన పట్ల సుముఖంగా లేదని తేటతెల్లమవుతుంది మొదటి నుండి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్‌రెడ్డి ఆదోని జిల్లా కేంద్రంగా చేయాలన్న జేఏసీ నిర్ణయాన్ని తప్పు పట్టి అన్ని అంగులున్న ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా చేయాలని అధిష్టానానికి సిఫారసు చేస్తానని బహిరంగనే ప్రకటించారు మరో టిడిపి ఎమ్మెల్యే శ్యాంబాబు మొదటి నుండి జిల్లా ఏర్పాటు కు సుముఖంగా లేరనే చెప్పవచ్చు ఈ నేపథ్యంలో అప్పటి టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అలాగే ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు అందుకు సుముఖంగా ఉన్నాడని ప్రకటించి నా కొద్ది రోజులకే ఆయన జిల్లా అధ్యక్ష పదవిని మరో ఆదోనికి చెందిన బీసీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మకు అధిష్టానం అధ్యక్ష పదవిని కట్టబెట్టింది దీంతో జేఏసీనాయకులు ఎమ్మెల్సీ బీటీ నాయుడు ను ఇంటిని ముట్టడించి తమ జిల్లా సాధనను ఆయనకు వివరించారు ఆయన స్పందించి జిల్లా ఇన్చార్జి మంత్రి రామానాయుడు జిల్లా మంత్రి టీజీ భరత్ దగ్గరకు జేఏసీ నాయకులను వెంటబెట్టుకొని వెళ్లి ఆదోని జిల్లాను చేయాల్సిందేనని కోరారు దీంతో ఉద్యమంలో ఒకింత ఉత్సాహం పెరిగి నా జేఏసీనాయకులు ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చి జిల్లా ను సాధించుకోవాలని అన్ని నియోజకవర్గాలలో పర్యటించారు చివరికి టిడిపి అధిష్టానం నుండి ఎలాంటి సంకేతాలు వచ్చాయో కానీ ఈ ఉద్యమానికి టిడిపి దూరం జరిగింది ఇలా ఉండగా ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ మాత్రం జోరుగా ఈ ఉద్యమానికి మద్దతునిస్తూ బందులో పాల్గొంది కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదు నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఒక్కరోజు రిలే నిరాహార దీక్షను జయప్రదంగా ముగించి తాము జిల్లా కేంద్రం ఏర్పాటుకు సుముఖమైనని గట్టి సంకేతాలు పంపారు ఇప్పుడు అధికార పార్టీకి ఈ విషయంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేక తాను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో అధికార పార్టీపై ఈ వ్యతిరేకత ఎంత మాత్రం ఉంటుందో తెలుస్తుంది ఈ ఉద్యమంలో సిపిఐ మిగిలిన వామపక్షాలు చురుగ్గా పాల్గొని ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి తమ స్వలాభాల కోసం ఆదోని జిల్లా సాధన ఉద్యమాన్ని నీరు కార్తికే అధికార పార్టీకి ఎక్కువ నష్టమని విశ్లేషకులు భావిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ప్రకటించి తమ నిబద్ధతను చాటుకోవాలని ప్రజలు కోరుతున్నారు

అంగరంగ వైభవంగా.. శ్రీ సిద్ధేశ్వరస్వామి రథోత్సవం

(మొదటి పేజీ తరువాయి) : సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అలాగే మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ, తనయుడు చలవాది పంపాపతి, గ్రామాభివృద్ధి అధికారి ఆర్.రాజశేఖర్‌గౌడ్ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గ్రామంలో రథోత్సవం కోసం ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టారు. రథోత్సవాన్ని వీక్షించడం కోసం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ నాయకులు డాక్టర్ తిప్పయ్య, సీహెచ్ శేషగిరి, యువ నాయకులు ఆదాము, మోయిన్, జిల్లా పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ అబ్దుల్‌సుభాన్, తేదేపా నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలూరు వైకాపా ఎమ్మెల్యే బి.విరుపాక్షి తనయుడు వైకాపా యువ నాయకుడు చంద్రశేఖర్, తమ అనుచరులు, మండల కన్వీనర్ షఫీవుల్లా, పార్టీ నాయకులతో కలిసి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ డీఐజీగా కిరణ్ కుమార్



కర్నూలు, జనవరి 28, ప్రభాతవార్త : ఉమ్మడి కర్నూలు జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజిగా కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. చాలాకాలంగా కర్నూలు జిల్లా డీఐజీ పోస్టు ఖాళీగా ఉంది. ఈ మేరకు ఆ పోస్టు విషయంలో బలమైన చర్చలు వినిపించాయి. రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయని, ప్రలోభాల మేరకు కూడా పోస్ట్ ఇస్తారని రకరకాల ఊహాగానాలు వినిపించాయి. గతంలో ఇక్కడ పనిచేసే వెళ్లిన డీఐజీ కిరణ్ కుమార్ తాజాగా మరోమారు కర్నూల్ జిల్లా డిఐజిగా బదిలీపై వచ్చారు. ఆయన బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. బాధ్యతలు తీసుకున్న ఆయనను కర్నూలు సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్ లు కలిసి స్వాగతం పలికారు. బాగా కిరణ్ కుమార్ డిఐజిగా రావడం పై రిజిస్ట్రేషన్ శాఖలో చాలామంది సంతోషం వ్యక్తం చేశారు.

అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి

ఆత్మకూరు జనవరి 28 ప్రభాతవార్త : వ్యవసాయాన్ని కాపాడుకుందాం రైతును రక్షించుకుందాం అఖిలభారత కిసాన్ సభ ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 30 31 ఫిబ్రవరి 1, తేదీ వరకు గుంటూరులో జరగ నున్నాయి. ఈ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాల కరపత్రం విడుదల

ఘనంగా స్కూల్‌వార్షికోత్సవం

: గురుకులంలో చదివితే జీవితము మారిపోతుంది
: బాలికలుబాగా చదువి ఉన్నతస్థాయికి చేరుకోవాలి
: ఎంఈఓలు పి.సుభాన్, వై.మురళీమోహన్‌రెడ్డి

లక్ష్మాపురం(పగిడ్యాల), జనవరి 28, ప్రభాతవార్త : డాఅంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో చదివితే వారి జీవితము మారిపోతుందదనీ మండల విద్యాశాఖాధికారి -1, పి.సుభాన్ అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల బాలికల పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవానికి హాజరైన విద్యాశాఖాదికారి-1,పి.సుభాన్ మాట్లాడుతూ బాలికలు బాగా చదుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. చదువుతోపాటు చదువుతోపాటు క్రీడల్లోకూడా రాణించాలన్నారు. గురుకుల బాలికల పాఠశాలలో చదువుతున్న బాలికలను చూస్తుంటే చాలా సంతోషంవేస్తుందన్నారు. మీరు పేద కుటుంబాల నుండి వస్తుంటారుకావున చదువుపైనే దృష్టిసారించాలనీ, చదువుకోవాలనే తపనవుంటే వారిని ప్రోత్సహించేందుకు ముందుంటామన్నారు మొక్కైవంగునది మానైవంగునా అనే చందంగా చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో సమయం వృదా చేయకుండా చదువుకోవాలన్నారు. మీజీవితం మీచేతుల్లోనే వుందన్న విషయం మరువరాదనీ. చదువుకుంటే ప్రపంచాన్నే యేలవచ్చనీ, గురుకులంలో చదివినవారెందరో ఉన్నత స్థాయిలో ఉన్నరనీ వారినిస్ఫూర్తిగా తీసుకుని బాగా చదివి మంచి మార్కులతో ఉత్తర్ణులుకావాలన్నారు. ఎంఈఓ -2మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రతో ప్రేమాభిమానం కలిగివుండాలన్నారు. అదేవిధంగా పెద్దలను గురువులను గౌరవించాలన్నారు. జ్ఞానం నదిప్రవాహంలాంటిదనీ జ్ఞానం సముపార్జించిన వారు ఉన్నతశిఖరాలను అదిరోహించవచ్చాన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కలులు కన్నండి కన్నకలలను సాకారం చేసుకోవాలనీ విద్యార్థినీ,

విద్యార్థులకు సందేశం ఇచ్చారన్నారు. ప్రేరెన్స్ కమిటీ చైర్మెన్ ప్రభావతమ్మ మాట్లాడుతూ బాలికల జీవితం ఇక్కడినుండే ప్రారంభమవుతుందనీ, క్రమశిక్షణతో చదువుకుని లక్ష్మాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల పేరును ప్రథమ స్థానంలో నిలపాలనీ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ గురుకుల బాలికలపాఠశాలలో చదివిన బాలికలు వైద్యవిద్యను, ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్, వివిధ రంగాలలో రాణిస్తున్నారనీ, అదేవిధంగా క్రీడా రంగంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారనీ స్కూల్ నివేదిక చదివి వినిపించారు. స్కూల్ వార్షికత్సవం ముందుగా 5వతరగతి బాలికలు అక్షర, జయంతి "హరహరమహాదేవ" అనే భక్తిగీతానికి చేసిన నృత్యం చేశారు. "కాలం విలువ తెలియదు " గీతానికి రాణి బృందం చేసిన నృతం అలరించింది. బాలికలు కేరింతలతో స్కూల్ ప్రాంగణం మారుమ్రోగింది. 7వతరగతి బాలికలు హిమవిందువు, మహాలక్ష్మి, బృంతం " పారేగోదావరి గలగల రహదారి" అనే జానపద గేయం అందరినీ ఆకట్టుకుంది. బృందంచేతి కర్రలపై నిలబడి నృత్యం అందరిని మైమరిపించింది. రచయిత గుంపుల వెంకటేశ్వర్లు బాలికలపై కవితను వినిపించారు. విజయవాడలో మాక్ అసెంబ్లీలో పాల్గొని ప్రతిభను కనబరిచిన 8వతరగతి చదువుతున్న సుగుణను ఎంఈఓలకు ప్రిన్సిపాల్ పరిచయం చేయడంతో వారు బాలికను అభినందించారు. వ్యాసరచన, వక్తృత్వపు, క్రీడా పోటీలలో ప్రతిభను కనబరిచిన, అదేవిధంగా మంచి మార్కులు సాధించిన ప్రతిభావంతులైన బాలికలకు ఎంఈఓల చేతులమీదుగా ప్రశంసా పత్రాలు, పతకాలను ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ అందజేయించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీనివాసులు, కృష్ణుడు, సుభలక్ష్మి, శైవాన, ఫరిదా, భాందవి, శారద, మల్లమ్మ, స్కూల్ స్టాఫ్, బాలికలు పాల్గొన్నారు.

వైసీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ

మంత్రాలయం, జనవరి 28, ప్రభాతవార్త; మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో వైసీపీ పార్టీ సభ్యత్వం కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. వైసీపీ మండలాధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసీపీ పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఈ కార్డులను పంపిణీ చేశారు. ఈ సభ్యత్వం కార్డులతో చాలా ఉపయోగం ఉంటుందని భీంరెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో ఇంకా ఎవరైనా వైసీపీ కార్యకర్తలు ఉంటే వారిని గుర్తించి కార్డులను అందజేస్తామని తెలియజేశారు. సర్పంచ్ బెస్త ఆంజనేయులు, ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపీటీసీ రామాంజనేయులు, మాజీ సర్పంచ్‌లు అల్లింగప్ప, గంగుల వెంకటేష్, గంగుల మల్లికార్జున, దానియేలు, నాగేంద్ర, లక్ష్మన్న, భీమన్నగౌడ్ పాల్గొన్నారు.

గ్రూప్-2 ఫలితాల్లో మెరిసిన లావణ్య యాదవ్

దేవనకొండ, జనవరి 28, ప్రభాతవార్త ; మండలంలోని వరిముక్కల గ్రామానికి చెందిన లావణ్య యాదవ్ గ్రూప్-2 ఫలితాల్లో ప్రతిభ చాటి డిప్యూటీ తహసీల్దార్ పోస్టుకు ఎంపికైంది. గ్రామానికి చెందిన మురళియాదవ్, భారతి దంపతుల కుమార్తె అయిన లావణ్యయాదవ్ కష్టపడి చదివి ఈ ఉన్నత స్థానాన్ని దక్కించుకోవడం గ్రామానికే గర్వకారణంగా నిలిచింది. అంకితభావంతో శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చని ఆమె నిరూపించారు. ఈ విజయంతో లావణ్య స్థానిక యువతకు ఆదర్శంగా నిలిచారు. 1 నుంచి 5వ తరగతి వరకు లావణ్య యాదవ్ దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్‌లోనూ, ఇంటర్మీడియెట్ బనవాసి గురుకుల కళాశాల, డిగ్రీ కర్నూలు సెయింట్ జోసెఫ్ కళాశాలలో చదివింది. ఒక్కగానొక్క కుమార్తె డిప్యూటీ తహసీల్దార్ పోస్టుకు ఎంపిక కావడంతో ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రతిఒక్కరూ ఆడ పిల్లలను చదివించాలని, నేటి కాలంలో ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని, వారి కాళ్లపై వారు నిలబడతారని లావణ్య యాదవ్, వారి తల్లిదండ్రులు మురళియాదవ్, భారతి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లావణ్య యాదవ్‌ను అభినందించారు.

శ్రీశైలమండలం దండోరా నూతన కార్యవర్గం ఎన్నిక

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 28, ప్రభాతవార్త : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏంఆర్‌పిఎస్ జాతీయ ఆధ్యక్షులు నంద్యాల ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ మున్నంగి నాగరాజుమాదిగ సలహ మేరకు జిల్లా కో ఇంచార్జ్‌లు ఎంఎస్‌పి జాతీయ నాయకులు చిలుక రాబిన్‌సన్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా ఆధ్యక్షులు భాషాపోగుల దరగయ్యమాదిగ,సీనియర్ నాయకులు బుదాల దానియేలు,స్టూడేంట్ నాయకులు సురేష్ ఆధ్యక్షతన ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి నూతన కార్యవర్గంలను స్థానిక రెడ్ల కల్యాణ మండపం నందు ఏన్నుకోవడం జరిగింది.ఎంఆర్‌పిఎస్ మండల ఆధ్యక్షులుగా యలకపాటి రాజు మాదిగ,ఎంఎస్‌పి మండల ఆధ్యక్షులుగా జడ్డా పాపాయ్యమాదిగను, ప్రదాన కార్యదర్శులుగా రవికుమార్,యేగయ్యలను గౌరవ సలహాదారుగా బుదాల దానియేలును తదితర కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది.

ధర్నాను విజయవంతం చేద్దాం..

గడివేముల, జనవరి 28, ప్రభాతవార్త; విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల సాధనకై ఫిబ్రవరి 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలోని ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీటీవ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి మానపాటి రవి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గురువారం గడివేములలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో వారు మాట్లాడారు. విద్యా విధానాన్ని తిరోగమనంలో నడిపిస్తున్న జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 విధానాలను రాష్ట్రంలో అమలు చేయకూడదని, విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు మార్చాలని కోరారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి 20:1గా ఉండేటట్లు రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం చట్టం చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉన్నతీకరించిన ఉన్నత పాఠశాలలన్నిటికీ హెచ్ఎం, పీఈటీ పోస్టులను మంజూరు చేసి పదోన్నతుల ద్వారా భర్తీచేయాలని, అన్నిప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటుగా తెలుగు మాద్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని వారు ప్రభు త్వాన్ని కోరారు. 1న చేపట్టే ధర్నాలో ఎక్కువ సంఖ్యలో ఏపీటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యా యులు పాల్గొని విజయ వంతం చేయాలని వారుకోరారు.రాష్ట్రకౌన్సిలర్‌లు టి.గోపాల్‌రావు, ఎస్.మహబూబ్ బాషా, గడివేముల మండలశాఖ అధ్యక్షులు ఎం.ప్రతాపరెడ్డి, గౌరవ అధ్యక్షులు లింగాల బాలస్వామి, ప్రధాన కార్యదర్శి పాలం రామమూర్తి, నాయకులు బి.రామ పుల్లారెడ్డి, పి.నాగార్జున, వి.సుబ్బ రాయుడు, ఎస్.నాగయ్య, జి.వెంకటేశ్వర్లు, పి.మల్లికార్జునయ్య, కళ్యాణ్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

అదనపు వసూలు చేస్తే చర్యలు..

కర్నూలు మున్సిపల్, జనవరి 28, ప్రభాతవార్తః క్రమశిక్షణ, వాహన రిజిస్ట్రేషన్ సమయంలో రవాణాశాఖ సిబ్బంది పేరిట అదనపు వసూళ్లు చేస్తే అయా డీలర్ల యొక్క లైసెన్సులు సస్పెండ్ చేయడం జరుగుతుందని ఉప రవాణా కమిషనర్ ఎస్ శాంతిలత పేర్కొన్నారు. బుధవారం ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో జిల్లాలోని అందరు వాహన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రవాణా కమిషనర్ మాట్లాడుతూ జీవితకాల పన్ను చెల్లించే వాహనాలపై జనవరి 13 2026 నుండి జీవితకాల పన్నుపై 10 శాతం రోడ్డుసేఫ్టి సెస్సు వసూలు చేయాలని మరియు 01-01-2026 నుంచి అన్ని ట్రాన్స్‌పోర్టు వాహనాలకు వెహికల్ లోకేషన్, ట్రాకింగ్ డివైస్ అమరిక గురించి రవాణా కమిషనర్ ఎస్ శాంతకుమారి వివరించారు. అదవిధంగా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సంబంధిత ట్యాక్సులు, రుసుములు, ఇతర ఫీజులు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఈసమావేశంలో ఆర్టీవో ఎల్ భరత్ చవాన్, మోటార్ ట్రాన్స్‌పోర్టు వెహికల్ అధికారులు, రవాణాశాఖ సిబ్బంది, జిల్లాలోని వాహన డీలర్లు పాల్గొన్నారు.

పంట పొలాల్లో కేబుల్ వైర్ల ఛోరీ

మహానంది, జనవరి 28, ప్రభాతవార్తః రైతులు పంట పొలాల్లో ఏర్పాటుచేసుకున్న విద్యుత్ మోటార్ల కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు ఛోరీచేసి తీసుకెళ్లినట్లు రైతులు తెలిపారు. మహానంది మండల పరిదిలోని గోపవరం గ్రామానికి చెందిన పంట పొలాల్లో గత రెండు రోజుల క్రితం ఈసంఘటన జరగినట్లు రైతు కుమ్మరి నాగేంద్రుడు తెలిపారు. తన విద్యుత్ మోటార్ వైర్లతో పాటు చుట్టుపక్కల రైతుల కేబుల్ వైర్లను ఛోరీ చేసి దోచుకెళ్లినట్లు తెలిపారు.

నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి28,ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు కర్ణాటక రాష్ర ం,బెంగళూరు వాస్తవ్యులు దయానంద్ కుటుంబం రూ.1,00,016/-ల విరాళమును అదే విధంగా అమరావతి వాస్తవ్యులు యన్.అమరయ్య అనుదాత రూ.1,00,116/-ల విరాళంను పర్యవేక్షకులు కె.అయ్యన్న,శివప్రసాద్‌లకు అందజేసారు.ఇరువురు దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

కౌలు రైతులకు అండగా గోళ్ల రాజేష్

నంద్యాల, జనవరి 28, ప్రభాతవార్తప్రతినిధి : నంద్లా జిల్లా వ్యాప్తంగా రైతులతో పాటు కౌలు రైతులు ఎరువుల కోసం పడుతున్నట్లు పాట్లు చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త గోళ్ల రాజేష్ మనస్సు చలించి కౌలురైతులకు ఉచితంగా ఒక బస్తాయూరియా, ఒక బస్తా డిఎపి ఎరువులను అదించడానిక కార్యచరణ ప్రణాళిక తయారు చేశారు. రైతుల వద్ద ఉన్న ఎద్దు ఏడ్చిన రైతులు కన్నీలు పెట్టిన ఆ రాజ్యము బాగుపడదని పెద్దలు చెబుతుంటారు వారి సూక్తిని నమ్మిన గోళ్ల రాజేష్ కౌలు రైతులు అండగా నిలువ డానికి ముందుకు వస్తున్నారు. మనకు అహారము అందించే రైతులు అనేక రకాలుగా సవాల్నఉ ఎదుర్కొంటునందున వారు నిజమైన యోధలు మానవ నాగరిత ఉనికికి రైతులు కీలకము దేశ అర్థిక పురోగతికి రైతులు గణనీయమైన కృషి ఉందన్నారు. ఇప్పటికే నంద్యాల నియోజక వర్గంలోని పేద మద్యతరగతి ప్రజలకు రైతుకలు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తు వారికి అర్థికంగా అత్మస్థైర్యాన్నిస్తున్నారు. మరోక వైపు నిరుద్యోగు విద్యార్థులకు దీర్గకాలిక వ్యాదిగ్రస్తులకు అర్థిక సహాస్తు పేదల పెదన్నగా మయందుకు వెళ్లుతున్నారు. మన నంద్యాల వాసి ప్రముఖ పారిశ్రామిక వేతంత సామాజిక వేత్త గోళ్ల రాజేష్ గడిచిన కొద్దిరోజుల క్రితముమోంథ తుపాన్ వల్ల పంటలు నష్టపోమయిన కౌలు రైతుకలు ఒక్కోక్క రిక రూ 3000 అందించారు. నేడు మరో అడుగు ముందుకు వేసి రబీసఅజన్ లో రైతులు వేసుకున్న పంటలకు పంట దెబ్బతినకండా పంట మంచిరాబడి రావాలనే సదుద్దేశ్యంతో కైలు రైతు కార్డు కలిగిన పేద మద్యతరగతి రైతులను అదుకునేందుకు వారికి ఒక బస్తాయూరియి, ఎడెపి, అమ్మోనియా ఇచ్చ సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చారు. కావున కౌలు కార్డు కలిగిన రైతులు జగత్ ధాత్రి పథకము కొరకు కౌలు కార్డు అదారు కార్డును అందించాని కోరారు.

నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం..

ఆదోనిటౌన్, జనవరి 28, ప్రభాతవార్త; నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై సాగు నిరంతర పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకటప్ప పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ కార్మికుల ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్లను బుధవారం విడుదల చేశరు. జిల్లా కార్యదర్శి వెంకటప్ప మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం నుంచి ఉద్భవించిన కార్మికవర్గం 8 గంటల పని దినాలు సాధించడానికి అనేక కష్టాలు, నష్టాలను గూర్చి అనేక సమరశీల పోరాటాలు చేపట్టిందన్నారు. బ్రిటీష్ కాలంలో సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్ర ప్రభుత్వం కుదించి కార్మికుల శ్రమను దోచుకుంటుందన్నారు. కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దానం చేసేందుకు పూనుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నుంచి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తేనున్నట్లు ప్రకటించారు. నాయకులు కొట్టాల మల్లికార్జున, శ్రీరాములు, ఖాదర్, బాబు, రూబెన్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణజయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

ఆళ్లగడ్డ, జనవరి 28, ప్రభాతవార్తః శ్రీకృష్ణరాయులు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆళ్లగడ్డ తాలూక బలిజ సంఘం నాయకులు కోరారు. శ్రీకృష్ణదేవరాయలు 556వ జయంతి సందర ్భంగా ఆళ్లగడ్డ వైపీపీఎం కళాశాల సమీపంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళ్లు అర్పించారు. ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ జో యితిరత్న కుమారి, ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియకు వినతిపత్రం అందించి ఈవిషయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అధికారికంగా శ్రీకృష ్ణదేవరాయల జయంతి వేడుకలు జరిగేలా విగ్రహా ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. బలిజ సంఘీయులు విలేఖరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు చైర్మన్ జీవో వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ప్రమాణస్వీకారం ఊసే లేదన్నారు. ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ మార్కెట్‌యార్డు ప్రమాణస్వీకారం చేయించాలని మహిళగా తోటి మహిళలను గౌరవించాలని బలిజ సంఘం నాయకులు ఆమెను పత్రికాముఖ ంగా కోరారు. మార్కెట్‌యార్డు చైర్మన్‌గా ఎన్నికైన మైలేరు సురేఖ మాట్లాడుతూ భూమా అఖీల ప్రియ గెలుపులో అన్నివర్గాల తోపాటు బలిజలు పెద్దన్న పాత్ర పోషించారన్నారు. భూమా అఖీల ప్రియ విజయంలో జనసేనపార్టీ తరుపున జనసైనికులు నిస్వార్థంగా పనిచేశారని అన్నివర్గాలతోపాటు అత్యధిక శాతం బలిజలు రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం గెలుపులో ముఖ్యపాత్ర పోషించారన్నారు. అలాంటి వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌లు నిర్ణయించి ఇచ్చినటువంటి మార్కెట్‌యార్డు ప్రమాణస్వీకారాన్ని అపడం భూమా అఖీల ప్రియకు ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ సాటి మహిళగా నా ప్రమాణస్వీకారానికి సహకరించలని కోరారు. తాలూక బలిజ సంఘం అధ్యక్షులు నల్లగట్ల బాలుడు, గౌరవ అధ్యక్షుడు డా.ఎం వి ప్రసాద్, అహోబిలం కాపు, బలిజ అన్నసత్రం అధ్యక్షులు శెట్టి విజయ్‌కుమార్, అర్జీగారి నరసింహుడు పాల్గొన్నారు.

తమ సొంత రాజకీయాన్ని బలిజలందరికి అస్వాదించడం సరికాదు

ఆళ్లగడ్డ, జనవరి 28, ప్రభాతవార్తః శ్రీకృష్ణ దేవరాయల జయంతి సందర ్భంగా బలిజలను అడ్డుపెట్టుకొని తమ సొంత రాజకీయ లబ్దికోసం జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య బలిజలందరికి కల్పి మాట్లాడడం సరికాదని తాలూక బలిజ సంఘం నాయకులు ఖండిచారు. బుధవారం స్థానిక శ్రీకృదేవరాయల విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ జయంతి ముసుగుల్లో మైలేరి మల్లయ్య బలిజలను ఏకం చేసుకొని తన స్వలాభం కోసం కోసం వ్యక్తిగతంగా రాజకీయం చేయడం అనే పద్దతి కాదని ఏదైనా ఉంటే అందరితో కూర్చొని మాట్లాడాలన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర ్భంగా ఆయన భవనాలను నిర్మించేకోవాలని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియను మర్యాదపూర్వకంగా కలవాలని అందరిని పిలిపించుకోవాలని ఇలా తన సొంత రాజకీయం కోసం అందరిని వాడడం సబబుకాదన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రమాణస్వీకారాన్ని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అడ్డుకుంటున్నారంటూ ఆయన మాట్లాడారు. కానీ ఎమ్మెల్యే మాత్రం వారు మండలాలకు సంబంధించిన బలిజ సంఘం నాయకులు అందరు ఒక్కటిగా అలోచించుకొని నాదగ్గరకు రండి ఖచ్చితంగా బలిజ సంఘం నాయకులకే మార్కెట్‌యార్డు చైర ్మన్ పదవి ఇస్తారని తెలిపారు. ఆళ్లగడ్డలో వర్గ రాజకీయాలే ఉన్నాయి. కానీ కుల, రాజకీయాలు లేవని మల్లయ్య అనవసరంగా కులరాజకీయాలు తీసుకువచ్చి బలిజ సంఘం వారికి ఇబ్బంది పెటొద్దని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు రుద్రవరం మండల టీడీపీ నాయకులు సంజీవరాముడు, నర్సాపురం టీడీపీ నాయకులు శ్రీను, దొర్నిపాడు మండల టిడిపి నాయకులు సిద్ది సత్యం పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

రుద్రవరం, జనవరి 28, ప్రభాతవార్తః మండల పరిధిలోని చిన్నకంబలూరు గ్రామంలో వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నకంబలూరు గ్రామంలోని మల్లెపోగు లింగమ్మ అనే రైతు పొలంలో వేర్లు ముంచే ప్రక్రియ ద్వారా 25 సెంట్ల నారుమడిలో 5 సె.మి.నీరు నిల్వ ఉంచి 2కేజిల జూడో మోనాస్ క్లోరిషన్స్‌ను మడిలో కలిపి అందులో నారును 30 నిమిషాలపాటు ముంచి నాటుకోవడం ద్వారా వరిలో వచ్చే అగ్గి తెగులు, ఆకు ఎండు తెగులును ప్రధమదశలోనే నివారించవచ్చని రైతులకు అర్థమయ్యేవిధంగా ప్రయోగపూర్వకంగా చేసి చూపించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రాజు, ఫహిమా తబస్సుం, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు : బిసి రాజారెడ్డి

: తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.4,00,000 లక్షల నగదు పురస్కారాలు బీసి రాజారెడ్డి

బనగానపల్లె, జనవరి 28, ప్రభాత వార్త : బనగానపల్లె నియోజకవర్గములోని పదో తరగతి విద్యార్థులు నంద్యాల జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధిస్తే విద్యార్థికి రూ.70,000 (డెబ్బై వేల రూపాయల) నగదు బహుమతి నియోజక వర్గ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.50,000 నగదు బహుమతి మరియు నియోజవర్గంలోని ఆయా పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 5000 నగదు బహుమతుల ప్రతిభ పురస్కారాలను నా తల్లిదండ్రులు క్రీ. శే బీసి గురెడ్డి, లక్షుమమ్మ దంపతుల జ్ఞాపకార్థం నగదు పురస్కారాలు అందజేస్తున్నట్లు రాజారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని పదో తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థి ఉపయోగించుకొని పది పరీక్షలలో తమ ప్రతిభను కనపరచాలని బిసి రాజారెడ్డి అన్నారు. ఇది విద్యార్థులకు ఒక ప్రేరణగా ఉంటుందని అయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకే ప్రతిభా పురస్కారాలు ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు అందజేయాలని నిర్ణయించినట్లు బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు ప్రతియేటా అందజేస్తున్నామన్నారు. 2021 2022 విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు బిసి రాజారెడ్డి తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలు, ఏపీ మోడల్ స్కూల్, ఉర్దూ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లో చదువుతూ 10వ తరగతి ఫలితాల్లో ఆయా పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన వారికి రూ.5000 వేలు నగదు పురస్కారం అందించి సత్కరిస్తామన్నారు. నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయిలో ఒకే మార్కులు (ఫస్ట్ ర్యాంకు) ఒకరి కంటే ఎక్కువ మంది సాధించినా వారందరికీ కూడా నగదు ప్రతిభా పురస్కారం అందజేసి సత్కరిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని బిసి రాజారెడ్డి తెలిపారు. మాజీ రాష్ట్రపతి, ప్రముఖ సైంటిస్ట్ అబ్దుల్ కలాం, ఇంజనీర్ల పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఎంతో మంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించా రన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. వారికి తన వంతు బాసటగా నిలిచేందుకు ఈ నగదు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నామని తెలిపారు. పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయి, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాల్లో నిలిచి నగదు పురస్కారాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ హెచ్ఎంలు పి. నాగపుల్లయ్య, ఖీలీదీ ఇస్మాయిల్, టీడీపీ నాయకులు బొబ్బల మహేశ్వరరెడ్డి, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, డి.మధుసూదన్ రె

అన్నక్యాంటిన్‌లో పరిశుభ్రత, సమయపాలన పాటించండి

నంద్యాల, జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి
పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం కేవలము రూ 5 కే బోజనము పెట్టుతున్నందున అక్కడ తయారు చేయు సమయంలో పరిశుబ్రత సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి ఆదేశించారు. బుదవారము నంద్యాల పట్టణంలోనిప్రభుత్వం అసుపత్రి ప్రాంగణములో ఉన్న అన్న క్యాంటిన్‌ను కలెక్టరు ఆకస్మికంగా తనికీ చేశారు. ఈసందర్భబముగా వంటగది, బోజనశాల, ఆహార తయారీ విదానముపరిశునబ్రత నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు.అనంతరము అమె మాట్లాడుతూ అన్న క్యాంటిన్లు పేదల కార్మికుల,దినకూలీలు, వేతనదారులను ఉద్దేశించి సంక్షేమ కార్యక్రమమని చెప్పారు. ఈ క్యాంటిన్ ల్లో ఉదయం అల్పాహారంగా

ఇడ్లీ పూరి, ఉప్మా, పొంగలి చట్టీ సాంబారులను కేవలము రూ 5లకే అందించడముతో పాటు మద్యహ్నాము మరియు రాత్రి బోజనముగా అన్నం, కూర,పప్పు, సాంబారుపెరుగు పచ్చడి తప్పని సరిగా అందించాలన్నారు. అన్న క్యాంటిన్‌లు నిత్యము శుబ్రపరుస్తూ పరిశుబ్రతకు అత్యున్నత ప్రదాన్యం ఇవ్వాలని సూచించారు. బోజనము చేసిన వెంటనే ప్లేట్లు గ్లాసులు తదితర పాత్రలను శుబ్రపరడముతో పాటు వంట గది పరిసరాలు ఎల్లప్పుడు పరిశుబ్రంగా ఉండేలా చూడాలని అదేశించారు. ఈసందర్భముగా కలెక్టరు స్వయంగా అన్న క్యాంటిన్‌లో టోకన్ తీసుకుని బోజనము చేసి బోజన నాణ్యత రుచి సమయపాలనపై లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరము అహార పట్టికలు రిజష్టర్లు తదితర రికార్డులను పరిశీలించి లోపాలు లేకుండా నిర్వహించాలని సంబందిత సిబ్బందికి అదేశాలు జారీ చేశారు.

మేము కబ్జా చేశామని ఆరోపణలు.. : టీడీపీ మైనార్టీ నాయకుడు

: మా బిజెపి నాయకులు.. మిడిమిడి జ్ఞానంతో కబ్జా అని తెలిపారు..

ఆదోని క్రైమ్ జనవరి 28, ప్రభాతవార్త : ఆదోని మండలం మండగిరి సర్వేనెంబర్ 586 ప్రభుత్వ భూమి నీ కబ్జా చేశారని మాపై ఆరోపణలు రావడంతో 2017లో మేము వెంచర్ వేసాము నేషనల్ హైవే 167 కు ఇక్కడున్నటువంటి చాలా వెంచర్లకు రోడ్డు ఇక్కడ ఉండింది నేషనల్ హైవే రావడంతో పక్కనే ఆనుకొని ఉన్నటువంటి 586 సర్వే నంబర్లు జిల్లా కలెక్టర్కు అర్జీ పెట్టుకోవడంతో ఈ వెంచర్లకు కనెక్టివిటీగా సర్వీస్ రోడ్డును వెయ్యాలని అనుమతులు ఇచ్చారు ఇక్కడున్నటువంటి ప్లాట్ లకు సంబంధించిన కస్టమర్లు స్వతహాగా ఒకరికి 50 వేల రూపాయలు చొప్పున ఖర్చు పెట్టుకుని వేసుకుంటున్నారు కబ్జా అంటే ఇల్లు కట్టుకోవడం ప్రజలకు ఉపయోగపడే సర్వీస్ రోడ్డుగా అది కూడా జిల్లా కలెక్టర్ అనుమతితో ఆర్ అండ్ బి వాళ్ళ అనుమతితో వేస్తున్నాము తెలిపారు మా బిజెపి నాయకులకు విషయం తెలియక మిడిమిడి జ్ఞానంతో ఇక్కడికి వచ్చి కబ్జా చేశారని చెప్పారు ఎటువంటి కబ్జా జరగలేదని పూర్తి వివరాలతో మీడియా మిత్రులకు తెలుపుతున్నాము.

కోర్టు ధిక్కరణ

: ఇద్దరు ఎస్ఐలు, ఇద్దరు కానిస్టేబుళ్లపై వేటు
కర్నూలు, జనవరి 28, ప్రభాతవార్త :
కోర్టు నిబంధనలు అతిక్రమించి దురుసుగా ప్రవర్తించిన విషయంలో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ మేరకు ఆ విషయంలో సంబంధిత ఇద్దరు ఎస్ఐలను, ఇద్దరు కానిస్టేబుల్లను పోలీస్ శాఖ విఆర్ కు పంపించింది. గత నెలలో పత్తికొండ కోర్టులో గంజాయికు సంబంధించిన కేసులో ఒక ముద్దాయి పోలీసులకు దొరక్కుండా తప్పించు తిరిగాడు. చివరకు కోర్టుకు వెళ్లి కోర్టులో లొంగిపోయే ప్రయత్నం చేశాడు. అయితే పోలీసులు కోర్టు ప్రాంగణంలో ఉన్న ముద్దాయిని బలవంతంగా ఈడ్చికెళ్లారు. ఈ విషయంపై న్యాయవాదులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిరసనలు తెలిపారు. కోర్టులో ముద్దాయిలు లొంగిపోయినప్పటికీ పోలీసులు కస్టడీ పిటిషన్ వేసుకొని కస్టడిల్లోకి తీసుకునే అవకాశం ఉంది. అయినప్పటికీ పోలీసులు కేవలం ఈగో మేరకు సదరు ముద్దాయిని కోర్టు ప్రాంగణంలో నుంచి బలవంతంగా తీసుకెళ్లారని, ఇది పూర్తిగా కోర్టు ధిక్కరమే అని న్యాయవాదులు చెప్తున్నారు. ఈ విషయంలో న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు పోలీసులను తప్పు పట్టింది. ఆ మేరకు చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్, పత్తికొండ ఎస్ఐ విజయ్ కుమార్, చిప్పగిరి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్ల షబ్బీర్ భాష, రామోజీ లను వీఆర్ కు పంపించారు. కాగా పోలీసులు ఇలాంటి దురుసు ప్రవర్తన మానుకోవాలని న్యాయవాదుల హితవు పలుకుతున్నారు. అదే క్రమంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి.

సచివాలయ ఉద్యోగి అత్మహత్య

నంద్యాల, జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి :
నంద్యాల మండలంలోని బిల్లలాపురము గ్రామంలో సచివాలయ ఉద్యోగి మధుశేఖరు అత్మహత్య చేసుకోవడము సంచలనము రేపుతుంది. వివరాలోకి వెళ్లితే.. నంద్యాల మండలంలోని బిల్లలాపురము

గ్రామంలో డిజిటల్‌అసిస్టెంటుగా పని చేస్తున్న మదుశేఖరు. రోజులాగే ఉదయం విదులకు హాజరు కావడము జరిగింది. అయితే మద్యహ్నాము బోజన సమయంలోఅందరు బోజనము చేద్దాంవ రమ్మని పిలువగా తాను తర్వాత బోజనము చేస్తానని అఫుసులోకి వెళ్లి తలుపులు వేసుకుని కత్తితో చెయ్యి వద్ద నర్రము, గొంతు కింద కోసుకుని అపస్మార స్థితిలో పడిఉండటం రూములో నుండి రక్తం బయటకు కారుతుండగా గమనించిన సహచర ఉద్యోగులు తలుపులు తీసి హుటా హుటిన నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతున్నారు. అసలు అత్మహత్య ఎందుకు చేసుకున్నాడు, పని వత్తిడి? లేక వ్యక్తిగత కారణాలా లనే కోణములో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

త్వరిత గతిన గృహ నిర్మాణాలు పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ డా.సిరి

పత్తికొండ,జనవరి 28,ప్రభాతవార్త :
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పరిష్టాత్మకంగా చేపట్టిన గృహాలు ఉగాది నాటికి త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.సరి తెలిపారు. బుధవారం కలెక్టర్ పత్తికొండలో హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వారికి తగిన సలహాలు సూచనలు చేస్తు వారి పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం రెవిన్యూ భాగంలో చేస్తున్న రీ సర్వే పై మాట్లాడుతు భూముల హద్దులను గుర్తించి ప్రజలకు సర్వే పూర్తి చేసి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ అహ్మద్, పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, తహసిల్దార్ హుస్సేన్, ఎంపిడివో కవిత, హౌసింగ్ ఇన్‌చార్జ్ డిఈ ఆదినారాయణ. వర్క్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం కూలిపోయిన ఘటనలో కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు

: ఏఈ, వార్డు అమెనిటీస్ సెక్రటరీ పై ఛార్జెస్ ఫ్రేమ్ చేశాం
: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి
కర్నూలు సీటీజనవరి 24 ప్రభాతవార్త :
కర్నూలు నగరం అశోక్ నగర్ లో విద్యుత్ స్తంభం కూలిపోయిన ఘటన పై జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కాంట్రాక్టర్, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం ఉదయం కర్నూలు నగరం అశోక్ నగర్ లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభం కూలి, ఆ ఘటనలో బాలుడు తప్పించుకున్న ఘటన జరిగింది. ఈ ఘటన జరగడంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. కాంట్రాక్టర్, అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆ మేరకు కాంట్రాక్టర్ పై టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. అలాగే కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టేలా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. కార్పొరేషన్ కు చెందిన సంబంధిత ఏఈ ని, వార్డు అమెనిటీస్ సెక్రటరీ పై ఛా ర్జెస్ ఫ్రేమ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని కలెక్టర్ అడిషనల్ కమిషనర్ ను ఆదేశించారు.

మైనార్టీ కాలనీలో సీసీ రోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

- కాలనీల్లో రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోనిటౌన్, జనవరి 28, ప్రభాతవార్త;
ఆదోని పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీ పరిధిలోని మైనార్టీ కాలనీ ఏరియాలో బుధవారం రూ.21.60 లక్షలతో 257 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారథితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మరియు మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, కౌన్సిలర్‌లు, ఎంఈ, డీఈ, ఏఈ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే మైనార్టీవాసులకు రాకపోకలకు మరింత సులభంగా మారుతాయన్నారు. ఆదోని నియోజకవర్గంలో ప్రతి కాలనీలో సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అభివృద్ధి పనులను చేపట్టిన ప్రజాప్రతినిధులకు, ఎమ్మెల్యే, అదికారులకు ఆ ప్రాంత ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

ఎంపీ బస్తిపాటి నాగరాజు పై వాల్మీకి సోదరులు ఆరోపణలు చేయడం సరికాదు..

: బీ.సీ సంఘాల నాయకులు
కర్నూలు జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి :
ఎంపీ బస్తిపాటి నాగరాజు పై వాల్మీకి సోదరులు ఆరోపణలు చేయడం సరికాదని బీసీ సంఘాల నాయకులు తెలిపారు.. నగరంలోని ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం వారు మాట్లాడుతూ రెండు కుటుంబాల మద్య చోటుచేసుకున్న సమస్యను ఎంపీ నాగరాజు కు ఆపాదించడం సరికాదన్నారు. బీసీలందరు కలసి కర్నూలు ఎంపిగా బస్తిపాటి నాగరాజును ఎన్నుకున్నారన్నారు.. కులమతాలకు అతీతంగా

అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎంపీ పై విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని పార్లమెంట్ లో ఎంపీ నాగరాజు మాట్లాడారాని, ఆ విషయాన్ని గుర్తించుకోవాలన్నారు.. బీసీలందరు ఐక్యమత్యంగా ఉండాలని కోరుకునే వ్యక్తి నాగరాజు అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ వాల్మీకి సంఘం నాయకులు పి.కోటకొండ రామాంజనేయులు, బోయ హుస్సేనయ్య బీ.సీ సంఘం నాయకులు పాల్గొన్నారు..

బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి : వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్

ఎమ్మిగనూరు క్రైం, 28 జనవరి ప్రభాతవార్త :
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ బాధితుల వెంట తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి, బాధితుల పక్షాన నిలబడి వారికి అండగా తహసీల్దార్ గారికి వినతి పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా అక్రమ కబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత స్థలానికి వెంటనే హద్దులు చూపించి, భూహక్కుల చట్టబద్ధ యజమాని పిట్ట జ్యోతి గారికి రక్షణ కల్పించాలని తహసీల్దార్ కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణం మిలిటరీ కాలనీ పరిధిలోని సర్వే నెం. 574/1, ప్లాట్ నెం. 13కు సంబంధించిన భూహక్కుల విషయంలో అక్రమ, దురుద్దేశపూరిత చర్యలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్థలానికి చట్టబద్ధ యజమానిగా ఉన్న పిట్ట జ్యోతి భర్త జి. శివ కుమార్

తమ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి ప్రయత్నాలు చేస్తున్నారని తహసీల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం, పిట్ట జ్యోతి 19 082019 తేదీన డి. మునిస్వామి తండ్రి డి. అంజినేయులు నుండి ప్లాట్ నెం.13ను చట్టబద్ధంగా కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 6647/2019 ద్వారా తమ పేరున రిజిస్టర్ చేసుకున్నారు. ఈ స్థలం మొదట మరిడి విజయ్ కుమార్ తండ్రి రంగప్ప కు చెందినదిగా ఉండి, అనంతరం రిజిస్ట్రేషన్ ప్రక్రియల ద్వారా డి. మునిస్వామి వద్దకు వచ్చి, తదుపరి అమ్మకంతో పిట్ట జ్యోతికి హక్కులు బదిలీ అయినట్లు పేర్కొన్నారు. అయితే, పెద్ద రంగన్న అనే వ్యక్తి తనకు ఎటువంటి చట్టబద్ధ హక్కులు లేకపోయినా, తప్పుడు డాక్యుమెంట్ నెం. 4948/2025ను సృష్టించి, ప్లాట్ నెం.12గా చూపిస్తూ అక్రమంగా ప్లాట్ నెం.13లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చర్య భూహక్కుల రికార్డులను గందరగోళానికి గురిచేసే మోసపూరిత ప్రయత్నంగా భావించబడుతోందన్నారు. కావున ఈ స్థలంపై ఇకపై ఎవరూ తప్పుడు పత్రాలతో కబ్జాకు పాల్పడకుండా చూడాలని, అలాగే కబ్జాదారులకు రెవెన్యూ అధికారులు ఎటువంటి సహాయ సహకారాలు అందించకుండా కఠినంగా పర్యవేక్షణ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వవలసిందిగా తహసీల్దార్ ని కోరారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ శాఖ సమగ్ర విచారణ చేపట్టి, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

పేపర్ లెస్ విధానంతో ప్రభుత్వ వైద్య సేవల.. డిజిటలైజేషన్

కర్నూలు హాస్పిటల్ జనవరి 28 ప్రభాతవార్త :
ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు అందిస్తున్న అన్ని రకాల ఆరోగ్య సేవలను నూరు శాతం పత్రరహిత విధానంలో నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్య విద్యా సంచాలక కార్యాలయ ఉప సంచాలకురాలు శ్రీమతి విజయలక్ష్మి తెలిపారు. బుధవారం కర్నూలు వైద్య కళాశాల ప్రాంగణంలోని నూతన ఉపన్యాస మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సిబ్బందికి నిర్వహించబడింది. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఔషధ విభాగ సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. సాంకేతిక విభాగ సిబ్బంది కూడా శిక్షణలో భాగమయ్యారు. రాయలసీమ ప్రాంతానికి నోడల్ అధికారిణిగా ఆమె కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఇటీవల రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ వైద్య సేవలు పత్రరహిత విధానంలో అమలు చేయాలని ఆదేశాలు ఉన్నాయని అన్నారు. పది రోజులలో అన్ని బోధనా ఆసుపత్రుల్లో శిక్షణ పూర్తి చేయాలని నిర్ణయించారని తెలిపారు.

ఇప్పటికే కడప, తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో శిక్షణ పూర్తయిందన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి సాంకేతిక సిబ్బంది శిక్షణ అందిస్తున్నారని వివరించారు. ప్రతి రోగికి ఆరోగ్య గుర్తింపు యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది రోగులకు యాప్ డౌన్‌లోడ్ చేయించాల్సిన బాధ్యత వహించాలని అన్నారు. బాహ్య రోగుల విభాగాల్లో స్కానర్ సూచికలను విస్తృతంగా ఏర్పాటు చేశామన్నారు. బాహ్య, అంతర్గత రోగుల సేవల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. తీవ్ర చికిత్స విభాగ సేవల వివరాలు నమోదు చేయాలని సూచించారు.శస్త్ర చికిత్సల వివరాలు నమోదు చేయడం అవసరమన్నారు. ప్రయోగశాల సేవల సమాచారం నమోదు చేయాలని తెలిపారు. కిరణ పరీక్షల వివరాలు కూడా నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఆన్‌లైన్ వైద్యుల అపాయింట్‌మెంట్ సదుపాయం త్వరలో అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఐదు వందల మంది సిబ్బంది పాల్గొన్నారు.వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరసమ్మ పాల్గొన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుహాజరయ్యారు.ఇతర ఉన్నతాధికారులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత మేలుకో కుటుంబాన్ని కాపాడుకో..

: డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు
: నేటి యువతరానికి ఆదర్శం ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న
ఆత్మకూరు జనవరి28 ప్రభాతవార్త :
పట్టణంలో యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి అనే నినాదంతో పాఠశాలలు కళాశాలల విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు అనే కార్యక్రమ ర్యాలీ నిర్వహిస్తూ ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారు విద్యార్థులు డ్రగ్స్ కి విద్యార్తి దశ నుంచి ప్రతి ఒక్కరు చెడు స్నేహాలు మరియు చెడు వ్యసనాల కు దూరంగా ఉండాలని పిలుపిచ్చారు. ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రుల కష్టం గుర్తించుకొని బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు పొందాలన్నారు. చెడు వ్యసనాలైన డ్రగ్స్,గుట్కా,సిగరెట్, ఆల్కహాల్ లాంటి అలవాటుల వల్ల ఆరోగ్యాలు పాడు చేసుకొని కుటుంబాలకు అన్యాయం చేయొద్దని అన్నారు. సమాజంలో మంచి పనుల వల్ల గుర్తింపు తప్పకుండా వస్తుందని,చెడు వ్యసనాల వల్ల సమాజంలో చెడ్డ పేరుతో పాటు విలువలు కోల్పోతారని తెలిపారు.అమ్మాయిలు ప్రతిఒక్కరూ తమ మొబైల్ ఫోన్ లలో దిశా యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఏదైన ఆపద వస్తె వెంటనే 100 కు కాల్ చెయ్యాలని తెలిపారు.

గంటల్లోనే.. అమ్మాయి అచూకీ

- పోలీసులను అభినందించిన డోన్ డిఎస్పీ

బేతంచెర్ల, జనవరి 28, ప్రభాతవార్తః
పట్టణంలోని తహశీల్ పేటకు చెందిన కురువ లత కుమార్తె అదృశ్య విషయాన్ని గంటల్లో చేదించిన సిఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐ రమేష్‌బాబులతో పాటు సిబ్బందిని డోన్ డిఎస్పీ శ్రీనివాస్ బుధవారం అభినందించారు. 28న ఉదయం 9 గంటలకు బాలిక బాల లక్ష్మీ ఇంటి నుండి బయటకు వెళ్లిపోయి తిరిగి రాకపోవడంతో స్టేషన్‌ను తల్లి కురువ లత ఆశ్రయించి ఫిర్యాదుచేశారు. వెంటనే స్పందించిన సిఐ వెంకటేశ్వర్‌రావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పట్టణంలోని రద్దీగల కూడల్లో సీసీ కెమెరాలను పరిశీలించి కొన్ని గంటల్లోనే బాలిక ఆచూకిని కనుగొన్నారు. బాలికను తల్లి లతకు అప్పగించడంతో డిఎస్పీ సిఐ, ఎస్ఐలతో పాటు సిబ్బందిని అభినందించారు బాలిక తల్లి, బంధువులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్ 2 సాధించిన ఆర్ఎస్సైని అభినందించిన .. కర్నూలు ఎస్పీ

కర్నూలు జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:
పోలీసు శాఖలో రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్సై) గా మేడగమ్ సురేష్ రెడ్డి విధులు నిర్వహిస్తూ, ఇటీవల నిర్వహించిన ఏపీ పి పి ఎస్ సి గ్రూప్ 2 ఫలితాలలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపికైన సంధర్భంగా కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కర్నూలు ఎస్పీ ఆర్ఎస్సై ని అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...కఠినమైన విధి నిర్వహణతో పాటు పోటీ పరీక్షలలో విజయం సాధించడం ప్రశంసనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయం (సెక్రటెరియేట్) లో ఎ స్ ఓ ఉద్యోగం సాధించారు.

కన్నుల పండుగలా శ్రీబరక సంజీవరాయ స్వామి రథోత్సవం

మిడుతూరు,జనవరి 28,ప్రభాతవార్త:
కొలిచేవారికి కొంగుబంగారంలా వెలుగొందుతున శ్రీ బరక సంజీవ రాయ స్వామి రథోత్సవం అశేష జనుల మధ్య కన్నుల పండుగలా సాగింది. స్వామి ఆలయ ప్రతిష్ట 15వ వార్షికోత్సవం సంధర్భంగా బుధవారం శ్రీబరక సంజీవరాయ స్వామి వారికి ఉదయం నుండే కుంకుమార్చన, ఆకు పూజలతో విశేష పూజలు మహా మంగళహారతి వంటి కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం స్వామివారుల మూల విరాట్ వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంలో ఆశీనులు కాగా జై శ్రీరామ్, జై హనుమాన్, జై భజరంగధళ్ భక్తుల నినాధాల మధ్య స్వామివారి రథోత్సవం జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏరాపటు చేశారు.

ఈశ్వరయ్యను ఆదుకుంటాం

పత్తికొండ,జనవరి 28,ప్రభాతవార్త:
పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన మాదిగ ఈశ్వరయ్యను ఆదుకుంటామని నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ తెలిపారు.గత కొంత కాలంగా ఈశ్వరయ్య గుండెకు బ్లడ్ సప్లై అయ్యే దగ్గర రక్తం గడ్డ కట్టడంతో చికిత్సకు ఆర్థిక స్తోమత లేక పోవడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యేను కలిసి పరిస్థితిని చెప్పుకున్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సి.ఎం.రిలీఫ్ ఫండ్ కింద సి.ఎం.ఓ.కార్యాలయానికి అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో వారికి చికిత్సకు అవసరం అయ్యే రూ.3.29 లక్షలు ఎల్ఓసి తెప్పించి బుధవారం ఎమ్మెల్యేయ వారికి అందజేశారు. ఆపదసమయంలో ఆదుకున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ మంత్రి బుగ్గన్నను కలిసిన ఆర్యవైశ్యులు

బేతంచెర్ల, జనవరి 28, ప్రభాతవార్తః
రాష్ట్ర మాజీ ఆర్థికమ ంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని బుధవారం ఆయన స్వగృహం నందు పట్టణ ఆర్యవైశ్యప్రముఖులందరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర ్భంగా ఆయనను పూలమాలలతో శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ మంత్రి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రూప్ టెంపుల్ చైర్మన్ గుండా జగన్‌మోహన్‌రావు, మల్లిఖార్జున, కందగడ్డల రమేష్, వెంకటేశ్వర్లు, పలువురు ఆర్యవైశ్యప్రముఖులున్నారు.

ఫోక్సో కేసుకు ఎం.పి.కి ఎలాంటి సంబంధం లేదు.

కర్నూలు సీటీ జనవరి 28 ప్రభాతవార్త :
కర్నూలు జిల్లా కురువ సంఘం.గూడూరు మండలం పొన్నకల్ గ్రామం బోయ యువకుల పై పెట్టిన ఫోక్సో కేసు విషయంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కు ఎలాంటి సంబంధం లేదని , కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పత్తికొండ శ్రీనివాసులు, ఏం. కే.రంగస్వామి, జిల్లా కోశాధికారి కె. సి. నాగన్న,జిల్లా ఉపాధ్యక్షులు కత్తి శంకర్, బి. వెంకటేశ్వర్లు, టి. ఉరుకుందు, కె ధనుంజయ, పుల్లన్న, తిరుపాల్, బాలరాజు, నగర అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు.గూడూరు మండలం పొన్నకల్లు గ్రామం నకు చెందిన మైనర్ బాలికకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని మరియు భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై పోలీసు వారు చట్ట ప్రకారం ఫో క్సో కేసు నమోదు చేసారు కాని ఎక్కడ ఎం. పి ప్రమేయం ఏమి లేదని కేసును పక్కదారి పట్టించడానికి వాల్మీకులు ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అమ్మాయి కిడ్నాప్ చేయడానికి సహకారం అందించి మరలా రోడ్డు ఏక్కి ధర్నా చేయడం చాలా విడ్డూరంగా ఉందని వారు అన్నారు. గతంలో కూడా కురువ లపై దాడి చేసి వారిపైనే కేసులు పెట్టారు. మీరు దౌర్జన్యం చేసి మరలా కేసు నుంచి తప్పించుకోవడానికి రోడ్డు ఏక